క్లుప్తంగా

సింగరేణి కోల్‌బ్లాక్ వేలం సరికాదు..

సత్తుపల్లి: కేంద్రం ప్రభుత్వం సింగరేణి కోల్‌బ్లాక్‌ను వేలం వేసి ప్రైవేట్ పరం చేయడం సరికాదని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అసెంబ్లీలో శనివారం ప్రస్తావించారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి రైతులు వేల కోట్లు విలువచేసే భూములు ఇచ్చి త్యాగం చేశారన్నారు. వేలం ప్రక్రియ ఆపాలని పలుమార్లు ఆందోళనలు చేసిన కేంద్రం స్పందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 సంవత్సరాలుగా అంగన్‌వాడీల్లో టీచర్లుగా పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్‌వాడీ వర్కర్లకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో ఆయిల్‌పాంకు మంచి ఆదరణ ఉండడంతో ప్రభుత్వం రైతులను ప్రోత్సహించిందన్నారు. కానీ కేంద్రం ఆయిల్ పాం రికవరీ నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు వినతి



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కల్లూరు: అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం అంగన్‌వాడీ రాష్ట్ర ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కల్లూరు ప్రాజెక్ట్‌కు చెందిన రాష్ట్ర నాయకురాలు ఎం.కృష్ణకుమారి మాట్లాడారు. ప్రధాన సమస్యలపై తాము మంత్రికి విన్నవించగా.. మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అధ్యక్షురాలు భారతిలతో పాటు వి.నిర్మల, ఎం.వేదవతి, బి.రమాదేవి, జె.ఎల్లమ్మ, టి.నాగలక్ష్మి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

తల్లాడ: మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ ఆధ్వర్యంతో శనివారం తల్లాడ తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరామరావు, కార్యదర్శి కృష్ణారావు, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తల్లాడ ఎంపీడీఓగా శ్రీదేవి

తల్లాడ: తల్లాడ ఎంపీడీఓగా కొండపల్లి శ్రీదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓకు పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

రాగి జావతో విద్యార్థులకు ఆరోగ్యం



పాఠశాలకు రాగి జావ సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

పెనుబల్లి : రాగి జావతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఎంఈఓ సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాగి జావ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సోమవారం నుంచి ఉదయం బడికి రాగానే రాగిజావ తయారు చేసి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు నూతన వస్త్రాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.నరసింహారావు, వై.శ్రీనివాస్, సీఆర్‌పీలు ప్రకాష్, నిర్మలా దేవి తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి



ఆందోళన చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

సత్తుపల్లిరూరల్: సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని మండలంలోని గంగారం పీహెచ్‌సీ ఎదుట వారు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గత పదిహేను ఏళ్లుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న తమపై ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో మిరియమ్మ, మంజుల, రత్నకుమారి, సునీత, రమాదేవి, హైమావతి, పద్మ, కృష్ణవేణి, శాంతిప్రియ, లక్ష్మి పాల్గొన్నారు.

కాలి నడకన దేవాలయానికి..

తల్లాడ: మండలంలోని నారాయణపురానికి చెందిన యువకులు శనివారం కాలినడకన ఏన్కూరు మండలం నాచారం అద్భుత వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లారు. నారాయణపురం భక్తులు చిన్నపరెడ్డి కృష్ణారెడ్డి, రెడ్డెం నర్సిరెడ్డి, రెడ్డిమల్ల ఉపేందర్‌రెడ్డిలు రైతులు సాగు చేసిన పంటలు బాగా పండాలని కోరుతూ ఆలయంలో పూజలు చేశారు.

వారెవ్వా.. ఏమి‘టీ’!

తల్లాడలో పదుల సంఖ్యలో టీ దుకాణాలు

- జీవనాధారంగా మారిన టీ పాయింట్లు
- ఉత్తేజం కోసం ఆసక్తి కనబరుస్తున్న చాయ్ ప్రియులు
- ఇంటికొచ్చిన వారికి క్షణాల్లో ఆతిథ్యం
- జీవితాల్లో అంతర్భాగంగా మారిన వైనం



హోటల్ వద్ద టీ కోసం జనం



సండే స్పెషల్

తల్లాడ: ఒకప్పుడు అతిథులకు మాత్రమే ఇచ్చే టీ.. నేడు సర్వసాధారణమైపోయింది. స్నేహితులు, బంధువులు ఏక్షణాల్లో ఇంటికొచ్చినా ఆతిథ్యం క్షణాల్లో జరిగిపోతోంది. అంతేకాక నేడు టీ అమ్ముకొని ఉపాధి పొందుతున్న వారు వందలు, వేల సంఖ్యల్లో ఉన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా టీ దుకాణాలు కనిపిస్తూనే ఉంటాయి. జీవనాధారం కోసం ఏర్పాటు చేసుకున్న ఈ దుకాణాలతో లాభాలను సైతం గడిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం టీ తాగాలనే భావన అందరి జీవితాల్లో అంతర్భాగమైంది.

మార్కెట్‌లో పలు రకాల టీలు..

ఒకప్పుడు డికాషన్‌గా ఉన్న టీ.. నేడు మార్కెట్‌తో పాటు ఇళ్లలో కూడా వివిధ రకాల టీలు తయారు చేసుకోవడం అలవాటుగా మారింది. సాధారణ టీ, అల్లం టీ, గ్రీన్ టీ, లెమన్ టీ, శొంటి టీ, బాదం టీ, మసాల టీ.. ఇలా పలు రకాలుగా తయారు చేసి అమ్ముతున్నారు. కరోనా కాలంలో టీకి అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవడంతో మసాల టీ బాగా వాడుకలోకి వచ్చింది.

కాలాన్ని బట్టి రకాలు..

నేడు మార్కెట్‌లో రకరకాల టీ పొడులు వచ్చాయి. తేయాకు నుంచి వచ్చిన టీ పొడితో పాటు పలు రకాల పదార్థాలతో కాలాన్ని బట్టి, మనిషి ఆరోగ్య పరిస్థితులను బట్టి టీ తయారు చేస్తున్నారు. పంచదార, పాలు, బెల్లంతో పాటు అల్లం, శొంటి, బాదం వంటి వాటిని కలిపి తయారు చేస్తున్న టీలు బాగా సేల్స్ అవుతున్నాయి. గ్రీన్ టీలో లవంగం, తులసి ఆకులు వేయటం ప్రత్యేకత.

తక్కువ పెట్టుబడితో జీవనాధారంగా..

నేడు నిరుద్యోగుల సంఖ్య బాగా పెరుగడంతో తక్కువ పెట్టుబడితో రోజు కూలీ కంటే ఎక్కువగా సంపాదించవచ్చని ఆలోచించిన యువత నేడు తల్లాడ కేంద్రంలో పదుల సంఖ్యలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. మామూలు టీ రూ.10, స్పెషల్ టీ రూ.20 అమ్ముతున్నారు. చిన్న చిన్న పార్టీలు, సభలు, సమావేశాలకు టీ ఆర్డర్ చేస్తుండడంతో దుకాణదారులకు జీవనోపాధి కలుగుతుంది. టేబుల్, దానికి ఒక గ్లాస్, కూర్చొనేందుకు బల్ల, నాలు చైర్లు ఉంటే చాలు టీ కొట్టు రెడీ. కొత్తగూడెం రోడ్డులో ఓ టీ దుకాణం రోజుకు వందలసంఖ్యలో వివిధ రకాల టీ సేల్స్ అవుతూ నిత్యం జనాలతో కిటకిటలాడుతుంటుంది.

వ్యాపారం బాగుంది..



తక్కువ పెట్టుబడితో టీ దుకాణం ఏర్పాటు చేసుకున్నా. కార్మికులు, స్థానికులు, యువకులు, విద్యార్థులు, వివిధ పనులపై తల్లాడ వచ్చి టీ తాగి వెళ్తుంటారు. మామూలు టీ రూ.10, స్పెషల్ టీ రూ.20లు చొప్పున వందల సంఖ్యలో విక్రయిస్తున్నాం.

– నరసింహారావు, టీ దుకాణం నిర్వాహకుడు

మానసిక ఉత్తేజాన్నిస్తుంది..



బిజీ లైఫ్‌లో కాస్తంత తీరిక చూసుకొని ఓ టీ తాగితే మానసిక ఉల్లాసం కల్గుతుంది. శరీరం ఉత్తేజాన్నిస్తుంది. ఉదయం, సాయంత్రం టీ తాగడం అలవాటుగా ఉంది. ఒక్కపూట తాగకపోయినా ఉండలేని పరిస్థితి. టీ తాగిన తర్వాతే పనిలోకి వెళ్తా.

– రేగళ్ల శ్రీనివాసరావు, తల్లాడ

మైండ్ ఫ్రెష్ అవుతుంది..



టీ తాగితే మైండ్ ఫ్రెష్ అయినట్లు ఉంటుంది. చదువుకునేటప్పుడు, కాస్తం తీరిక దొరికినప్పుడు ఫ్రెండ్స్‌తో కలిసి టీ తాగుతుంటాం. దీంతో హుషారుగా ఉన్నట్లు అనిపిస్తుంది. కబుర్లు చెప్తూ టీ తాగడంతో సరదా సరదాగా కాలం గడుపుతుంటాం.

– చింతల కుమార్, కొత్తగూడెం

గడప గడపకూ కాంగ్రెస్ ప్రచారం



సత్తుపల్లి: కాంగ్రెస్ మేనిఫెస్టోను అందజేస్తున్న మానవతారాయ్

సత్తుపల్లి: మండలంలోని తాళ్లమడ ఎస్సీ కాలనీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను అందించారు. అనంతరం 30 కుటుంబాలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గువ్వల పిచ్చిరెడ్డి, ఐ.కృష్ణ, ఎం.పుల్లయ్య, ఏడుకొండలు, ఉమామహేశ్వరచారి, యూసూఫ్, యాకూబ్, ప్రకాష్ పాల్గొన్నారు.

వేంసూరు: మండలంలోని లచ్చన్నగూడెంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండూరు సుధకర్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి సత్యనారాయణరెడ్డి, పూర్ణచంద్రరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, గండ్ర నరోత్తమరెడ్డి, భాష, శివ, ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ఎర్రుపాలెం: రాహుల్‌గాంధీ ఎంపీ పదవి విషయంలో సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన తీరుపై శని వారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, మధిర మండల ఎన్ని కల ఇన్‌చార్జ్ నర్సింహారావు, నాయకులు శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రాజీవ్‌గాంధీ, పిచ్చిరెడ్డి, ప్రసాదరెడ్డి, నారాయణ, వెంకట్రామిరెడ్డి, అనీల్ కుమార్, ఇస్మాయిల్, వెంకటనర్సయ్య, బాబురావు, శివ, జనార్దన్, నాగబాబు, వాసు, హనుమంతరావు, ఖాజామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మంకెన రమేష్

చింతకాని: మండలంలోని నేరడ గ్రామానికి చెందిన యాదా నాగేశ్వరరావుకు రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మంకెన రమేష్ శనివారం సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు సిఫారసుతో మంజూరైన రూ.24 వేలు చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్యప్రకాశ్‌రావు, ఎంపీటీసీ యామిని, చింతకాని సొసైటీ డైరెక్టర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

తల్లాడ: బ్యాంకుల్లో ఖాతాదారులందరూ తప్పని సరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తల్లాడ ఎంపీపీ శ్రీనివాసరావు అన్నారు. తల్లాడలోని ఏపీజీవీబీ శాఖలో శనివారం అన్నారుగూడెం గ్రామానికి చెందిన సాంబత్తిని లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నామినీగా ఉన్న సాంబత్తిని బాలస్వామికి రూ.2 లక్షల బీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ తల్లాడ బ్రాంచ్ మేనేజర్ శివసతీష్, క్యాషియర్ రవికుమార్, భాగ్య, టి.వెంకటరమణ పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సన్మానం

మధిర: మండలంలోని దెందుకూరు పీహెచ్‌సీలో పనిచేసి బదిలీ, పదోన్నతులపై వెళ్తున్న వైద్యాధికారులు టి.నాగరాజు, శశిధర్, సిబ్బంది రమాదేవి, మమత, భద్రులను శనివారం సర్పంచ్ కోట విజయశాంతి, సొసైటీ అధ్యక్షుడు వెంకటకృష్ణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ వీరబాబు, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

బోనకల్: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో శనివారం ఓ వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన కుక్కల వెంకటేశ్వర్లు అదే గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరావు, భూషి వెంకటేశ్వర్లు, భూషి నాగేశ్వరరావు, దారెల్లి శ్రీనివాసరావులు ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో ఆవుల నాగేశ్వరరావు.. కుక్కల వెంకటేశ్వర్లుపై కర్రతో దాడి చేసి గాయపరిచాడు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికుమార్ ఆ నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువతిని వేధించడంతో..

ఏన్కూరు: మండలంలోని రామాతండాకు చెందిన డి.కృష్ణప్రసాద్ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నాను.. వివాహం చేసుకోవాలని గత కొంతకాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అంతే కాకుండా ఈ నెల 4న కృష్ణప్రసాద్ అతని కుటుంబ సభ్యులతో యువతి ఇంటికి వెళ్లి బెదిరించారు. దీంతో యువతి తల్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నారు.

గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

వైరారూరల్: ఉన్నత చదువుల కోసం విద్యార్థిని, విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సూచించారు. మండలంలోని వల్లాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉన్నత చదువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులు శ్రేయ, భవితరెడ్డి, సుష్మాక్షిత, సాయిపూజ, జోత్స్న, సుప్రజ, హెచ్‌ఎం సత్యనారాయణ, ఆదర్శ రైతు తుమ్మల రాణాప్రతాప్ పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం



మధిర: మొక్కలు నాటుతున్న విద్యార్థులు

మధిర/సత్తుపల్లి టౌన్: మానవ మనుగడకు మొక్కలే ఆధారమని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ ఆకెళ్ల భారతి, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఫరీద్ తెలిపారు. శనివారం మధిర, సత్తుపల్లిలోని స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలలో మొక్కలు నాటారు. హరితహారం అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు వివిధ కేటగిరిల్లో నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాలల్లో డీజీఎం చేతన్, ఆర్‌ఐ జయప్రకాష్, జోనల్ అకడమిక్ కో–ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, కోట తిరుపతిరావు, బివి రత్నం, అజిత్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ



కల్లూరు: విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

కల్లూరు: కల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరులోని కళావాడ పాఠశాలలోని విద్యార్థులకు చిత్తులూరి నిఖిల్ సాయి ఆకాష్, చారుగుండ్ల అచ్యుతారావుల పుట్టిన రోజును పురస్కరించుకొని రూ.10 వేలు విలువగల నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, గేమ్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జేసీ చలువాది నగేష్, అధ్యక్షుడు దారా సురేష్, కార్యదర్శి అప్పలనాయుడు, కోశాధికారి సత్యనారాయణ, అచ్యుతారావు, శశి, శ్రీను, శర్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

పెనుబల్లి: సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ యస్.అనంత్, రిటైర్డు ఉపాధ్యాయులు లయన్ నేరేటి బాబురావుల పుట్టిన రోజు పురస్కరించుకొని అందించిన ఆర్థిక సాయంతో మండలంలోని కందిమళ్ల వారి బంజర్, టేకులపల్లి, లింగగూడెం, లింగగూడెం హెచ్‌డబ్ల్యూ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, ట్రెజరర్ ప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

గిరిపుత్రులకు బియ్యం, బట్టలు పంపిణీ..

తల్లాడ: మండలంలోని రామానుజవరం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు కపిలవాయి పాండు రంగరాజు.. కొత్తమేడేపల్లి గ్రామానికి చెందిన 60 మంది గిరిజన కుటుంబాలకు బియ్యం, బట్టలను శనివారం పంపిణీ చేశారు. వాటితో పాటు రొట్టెలు, పల్లీలు, బెల్లం అందించారు. కార్యక్రమంలో రమాదేవి, డి.కొండలరాజు, విజయలక్ష్మి, నరసింహారావు, సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న అదనపు జూనియర్ సివిల్‌జడ్జి అయేషాషరీన్

సత్తుపల్లిరూరల్/సత్తుపల్లిటౌన్: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె అయేషాషరీన్ లు అన్నారు. సత్తుపల్లిలోని స్థానిక ఐకేపీ కార్యాలయం, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మహిళలు అబలలుగా కాదు.. ఆయుధంలా ఉండాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన తర్వాతనే బాలికలకు వివాహాలు చేయాలని, మైనర్లు వాహనాలు నడపొద్దని, సెల్‌ఫోన్లు ఎక్కువగా వడొద్దని తెలిపారు. బాలికలను ఎవరైన ఇబ్బంది పెట్టినట్‌లైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చైర్మన్ దాస్, హైకోర్టు అడ్వకేట్ అయ్యప్ప అరుణాచలం, ఎంఎస్ టీబీ సరోజిని, చాంద్‌బీ, ఏపీఎం సుబ్బారావు, డ్వాక్రా ఈఓ రత్నకుమారి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, సెక్రటరీ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, న్యాయవాది వెంకటేశ్వరరావు, అధ్యాపకులు రజియా సుల్తాన, సత్యనారాయణ, వనజారాణి, కల్పన, వెంకటేశ్వరరావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

బోనకల్: హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, హక్కులు తదితర విషయాలపై మధిర డివిజన్ అధ్యక్షుడు కోటా వెంకట్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ సభ్యులు యశోధ, వెంకటేశ్వర్లు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న హేమంతరావు

కొణిజర్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను, వాటి వైఫల్యాలను ఎండగట్టాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. శనివారం కొణిజర్లలో సీపీఐ సీనియర్ నాయకుడు దొండపాటి వెంకయ్య 47వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే పాలకులకు పట్టడం లేదన్నారు. సాయుధ తెలంగాణ పోరాటం, భూపోరాటంలో పాల్గొన్న దొండపాటి ఆశయాలను సాధిస్తూ.. నేటి యువత అనగారిన వర్గాలకు అండగా పోరాటం చేయాలన్నారు. అంతకు ముందు పలువురు నాయకులు, వెంకయ్యకుటుంబ సభ్యులు వెంకయ్య స్మారక స్తూపం వద్ద పూల మాలలుంచి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు యర్రాబాబు, దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, లింగగూడెం సర్పంచ్ దొండపాటి లక్ష్మి, కిషన్‌రావు, సీతారాములు, రమేష్, సోమయ్య, కోటేశ్వరరావు, వెంకన్న, కృష్ణయ్య, శ్రీను, రజాక్, రాంబాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాల సారాంశం ఒక్కటే

మధిర: మధిర పట్టణంలోని సీపీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి శనివారం నిర్వహించే ప్రత్యేక సహ పాఠ్య కార్యక్రమంలో భాగంగా సర్వ మతాల సారాంశం ఒక్కటే అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ప్రభుదయాళ్ మాట్లాడుతూ.. రామాయణం, మహాభారతం, భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి అన్ని గ్రంథాలలో ఉన్న సారాంశం, ముఖ్యాంశాలను వివరించారు. దేవుని భయంతో, పెద్దలను గౌరవిస్తూ, ఎప్పటి పనులను అప్పుడే పూర్తి చేస్తూ, క్రమశిక్షణతో జీవిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని ఆయన వివరించారు.

స్వాతంత్య్ర సమరయోధులకు సన్మానం

మధిర: ఆజాద్ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో శనివారం స్వాతంత్య్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ టి.సంగీత్, అసిస్టెంట్ మేనేజర్ పి.సిరితేజ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా ఫలాలు సమరయోధులు అందించిన కృషి ఫలితంగానే వచ్చాయని తెలిపారు. వారిని సన్మానించుకోవడం మనకు గర్వకారణం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కె.వెంకటరత్నం, డి.ముత్యాలు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

‘ఫ్రీ మీల్స్.. ఆన్‌వీల్స్’ కార్యక్రమం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ సెంటర్, ప్రభుత్వాస్పత్రి, కాకర్లపల్లి ప్రాంతాల్లోని నిరుపేదలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీ మీల్స్, ఆన్‌వీల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొడ్డా కృష్ణయ్య, పెనుగొండ రమేష్, మందపాటి ప్రభాకర్‌రెడ్డి, గండ్ర సోమిరెడ్డి, మందపాటి కవిత, పద్మిని, సత్యనారాయణ, రవి, శిరీష, మురళీధర్‌రెడ్డి, సుశ్రిత్, దినేష్‌గుప్తా పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన



మధిర: నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

మధిర/సత్తుపల్లిటౌన్: ఆర్టీసీ ఉద్యోగుల విలీన బిల్లుపై గవర్నర్ అంగీకారం తెలపాలని డిమాండ్ చేస్తూ శనివారం టీఎస్‌ఆర్టీసీ మధిర, సత్తుపల్లి డిపో గేటు ఎదుట కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేసేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిన నేపథ్యంలో గవర్నర్ కూడా ఈ బిల్లుపై ఆమోదముద్ర తెలపాలన్నారు. ఈ క్రమంలో రోడ్లపై బస్సులు నిలిచిపోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆర్టీసీ కార్మికులు కిరణ్‌బాబు, కిన్నెర ఆనంద్, కృష్ణారెడ్డి, నాగరాజు, వెంకటయ్య, రేణుక పాల్గొన్నారు.

పిల్లి సర్వేశ్వరరావుకు నివాళి

పెనుబల్లి: మండలంలోని మండాలపాడు మాజీ సర్పంచ్ పిల్లి నవజీవన్ తండ్రి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సర్వేశ్వరరావు శనివారం మృత చెందడంతో ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకుడు కొండూరి సుధాకర్‌రావు, మువ్వా విజయ్ బాబు, మట్టా రాగమయి, కోటూరి మానవతారాయ్, పలువురు నాయకులు ఉన్నారు.

గులాబీ జెండా ఎగరడం ఖాయం

ఎర్రుపాలెం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి అన్నారు. శనివారం మండలంలోని పెద్దగోపవరంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్‌కి ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ ఇనపనూరి శివాజి, భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ బాబురావు తదితరులు ఉన్నారు.

నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ‘బోడేపూడి’



వైరా: మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా/మధిర/ఎర్రుపాలెం/వైరారూరల్: రాజకీయ విలువలు, నిబద్ధతకు మారుపేరుగా మధిర మాజీ ఎమ్మెల్యే, సీపీఎం సీనియర్ నాయకుడు బోడేపూడి వెంకటేశ్వరరావు నిలిచారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు, సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సీపీఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయా మండలాల్లోని పార్టీ కార్యాలయాల్లో నిర్వహించిన బోడేపూడి వర్ధంతి సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బోడేపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలు చిరస్మరణీయమంటూ పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు సగ్గుర్తి సంజీవరావు, దూదిగం బసవయ్య, శ్యామలరావు, పెంటి వెంకట్రావు, పూట్ల శంకర్ రావు, నామాల శ్రీను, వడ్రాణపు మధు, పడకంటి మురళి, మద్దాల ప్రభాకర్, తేలప్రోలు రాధాకృష్ణ, మల్లెంపాటి రామారావు, సంక్రాంతి కృష్ణమూర్తి, సత్యనారాయణ, నరసింహారావు, షేక్. ఖాజా, అడుసుమల్లి నాగేశ్వరరావు, పురుషోత్తం, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే అమృతం..

బిడ్డ పుట్టిన గంటలోపు ఇచ్చే ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి పుష్కలంగా ఉంటుందని, తల్లిపాలే బిడ్డకు అమృతమని పలువురు వక్తలు అన్నారు. శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పలు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలతో పాటు తల్లిపాల విశిష్టతను గర్భిణులు, బాలింతలకు తెలిపారు. పలుచోట్ల ర్యాలీలు తీసి అవగాహన కల్పించారు. – సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరు: సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం



మధిర: ర్యాలీ నిర్వహిస్తున్న మాటూరు విద్యార్థులు



సత్తుపల్లిరూరల్: ర్యాలీలో సీడీపీఓ కొండమ్మ, సూపర్‌వైజర్ రజని, తదితరులు